మంగళవారం

17 మార్చి 2026

సంపుటి: 02 సంచిక:356

పేజీలు : 04, వెల రూ. 2రూ/

ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

RNI No. APTEL/2008/24928Postal Registration No.: VZM/22/2020-2022 Period of Renewal

# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక


PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)


## కటక్ ఆసుపత్రిలో అగ్నిప్రమాదం

**ఐసీయూలో 10 మంది రోగులు దుర్మరణం**

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఒడిశా సీఎం**

**మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన సీఎం**



2 లో

# రాష్ట్రాభివృద్ధే అమరజీవికి నివాళి

**అమరావతిలో 58 అడుగుల విగ్రహావిష్కరణ అనంతరం సిఎం చంద్రబాబు**

**శ్రీఇంటింటికి నీరిచ్చే పథకానికి పొట్టి శ్రీరాములు పేరు**

**శ్రీ వైశ్యులను ఆర్యవైశ్యులుగా పిలిచేలా జిఓ**



అమరావతి బ్యూరో : రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవడమే అమరజీవి పొట్టి శ్రీరాములుకు అర్పించే నివాళి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాజధాని అమరావతిలోని శాఖమూరులో ఏర్పాటు చేసిన 58 అడుగుల పొట్టి శ్రీరాములు భారీ కాంస్య విగ్రహం(స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైస్)ను ఆయన సోమవారం ఆవిష్కరించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులో మొదటిదశ విగ్రహావిష్కరణ కాగా, రెండవ దశలో మ్యూజియం, మూడవ దశలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణాలను చేపట్టనున్నారు. విగ్రహావిష్కరణ అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని నిరంతరం గుర్తుపెట్టుకోవాలని, రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. పొట్టి శ్రీరాములు ఒక కులానికి చెందిన వ్యక్తికాదని చెప్పారు. రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు చిహ్నంగా 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైస్ అని పేరు పెట్టినట్టు తెలిపారు. తెలుగువారికి గుర్తింపు లేని

వివరాలు2లో..

# భారత్‌కు చేరిన ఎల్పీజీ శివాలిక్

**హోర్ముజ్ జలసంధిని దాటుకుని వచ్చిన నౌక**

**గుజరాత్ పోర్ట్‌లో 45వేల మెట్రిక్ టన్నుల గ్యాస్ అన్‌లోడింగ్**

**నేడు 80వేల మెట్రిక్ టన్నుల క్రూడ్ ఆయిల్ నౌక రాక**

**త్వరలో రానున్న ఎల్పీజీ ట్యాంకర్ నౌక నందాదేవి**



గుజరాత్, మార్చి 16: పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల మధ్య భారత దేశంలో ఇంధన సరఫరాపై ఆందోళన నెలకొన్నాయి. దీంతో హోర్ముజ్ జలసంధి వద్ద వందలాది నౌకలు నిలిచిపోయాయి. ఇంత క్లిష్టపరిస్థితుల్లో హోర్ముజ్‌ను దాటుకుని 45 వేల మెట్రిక్ టన్నుల లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్(ఎల్పీజీ) భారీ ట్యాంకర్ శివాలిక్ సోమవారం భారత్‌కు సురక్షితంగా చేరుకుంది. మంగళవారం 80 వేల మెట్రిక్ టన్నుల క్రూడ్ ఆయిల్ నౌక భారత్‌కు రానుంది. అలాగే త్వరలోనూ మరో 45 వేల టన్నుల గ్యాస్‌నౌక నందాదేవి రానుంది. శివాలిక్ ఎల్పీజీ ట్యాంకర్ ఖతార్‌లోని రాస్ లఫ్ఫాన్ నుంచి వేల టన్నుల ఎల్పీజీని భారత్‌కు మోసుకొచ్చింది. సోమవారం సాయంత్రం గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు శివాలిక్ నౌక వచ్చింది. ఈ నౌకలో 45,000 మెట్రిక్ టన్నుల గ్యాస్ భారత్‌కు వచ్చిందని జాతీయ మీడియా పేర్కొంది. ఈ నౌక హోర్ముజ్ జలసంధిని దాటుకుని

వివరాలు2లో..

## బెంగాల్ సిఎస్,

# హోం సెక్రటరీ బదిలీ

**ఢిల్లీలో రాజకీయ దుమారం**

**కేంద్రం ఆదేశాల మేరకే ఇసి పని చేస్తుందని ప్రతిపక్షాల విమర్శ**



న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హోం సెక్రటరీలను బదిలీ చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదేశాల మేరకే కేంద్రం ఎన్నికల సంఘం పని చేస్తుందనే విషయం ఈ బదిలీలు రుజువు చేశాయని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్ వద్ద విలేకరులతో సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం బిజెపి ఆదేశం మేరకు పనిచేస్తోందని విమర్శించారు. 'అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ప్రతిసారీ ఆయా రాష్ట్రాల్లోని ప్రభుత్వం ఢిల్లీలోని పార్టీ (బిజెపి)ది కాకపోతే.. వారు చేసే మొదటిపని ప్రధాన

వివరాలు2లో..

## హోర్ముజ్ రక్షణకు రండి

**జలసంధికి యుద్ధ నౌకలను పంపండి**

**ఏడు దేశాలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పిలుపు**

**షరతులకు అంగీకరిస్తేనే వస్తామన్న చైనా**

**మేం రాలేం.. మా నౌకలు పంపడం లేదు**

**తిరస్కరించిన మిత్రదేశాలు ఆస్ట్రేలియా, జపాన్**

**ముందు మీతో చర్చిస్తామన్న దక్షిణ కొరియా**



2 లో

## నెతన్యాహు తాజా

# వీడియో కూడా ఏఐదే!

**సోషల్ మీడియాలో వైరల్**

**రంగంలోకి ఇజ్రాయెల్ పీఎంఓ**

**ప్రధానమంత్రి పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని స్పష్టం**



బాగ్దాద్, మార్చి 16: ఇజ్రాయెల్ ప్రధాని బెన్జమిన్ నెతన్యాహు మృతిచెందారంటూ కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. ఈ వదంతులకు చెక్ పెట్టేందుకు నెతన్యాహు స్వయంగా ఆదివారం ఒక వీడి యో విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ వీడియో కూడా మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ఆ వీడియోను పరిశీలించిన నెటిజన్లతో పాటుగా ఎక్స్ ప్లా ట్ ఫారమ్‌లోని ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్'సైతం ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో సృష్టించిన 'డీప్‌ఫేక్' వీడియో అని తేల్చి చెప్పడం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా సంచలనం అవుతోందిఇరాన్–, ఇజ్రాయెల్ యుద్ధం నేప థ్యంలో నెతన్యాహు భద్రతపై నీలినీడలు కమ్ముకున్నాయి. గత వారమే ఆయనకు 6 వేళ్లు ఉన్నట్లు కనిపిస్తున్న ఒక వీడియో బయటకు రావడంతో ఆయన మరణించారనే వార్తలు వైరల్ అయ్యాయి. వీటన్నింటికీ చెక్‌పెడుతూ.. నెతన్యాహు తాజాగా జెరూసలేం కొండల్లోని 'ది సటాఫ్' అనే కేఫ్ వద్ద కాఫీ ఆర్డర్ ఇస్తూ ఒక వీడియో షేర్ చేశారు. 'మీరు చనిపోయారని వార్తలు వస్తున్నాయి' అని ఒకరు అడిగిన ప్రశ్నకు'నేను కాఫీ కోసం చస్తున్నా' అంటూ వ్యంగ్యంగా సమాధానమిచ్చారు ఆ వీడియోలో. అంతేకాకుం డా తన రెండు చేతులను కెమెరా ముందు చూపిస్తూ వేళ్లను లెక్కపెట్టుకోమంటూ సవా ల్ విసిరారు. అయితే ఈ వీడియోపై ఎక్స్ యూజర్లు అనేక సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వీడియోలో నెతన్యాహు కాఫీ కప్పు పట్టుకున్న తీరు, ఆయన జేబులో నుంచి చేతులు బయటకు తీసిన విధానం సహజంగా లేవని నెటిజన్లు గుర్తించారముఖ్యంగా

వివరాలు2లో..

# రాష్ట్ర అభివృద్ధిలో.. ప్రతి పౌరుడు భాగస్వామి

**అధునాతన నగర నిర్మాణం కోసమే మూసీ పునరుజ్జీవం**

**సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత**

**అసెంబ్లీలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా**



హైదరాబాద్, : తమ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిలో ప్రతి పౌరుడిని భాగస్వామిని చేసి భవిష్యత్ తెలంగాణను నిర్మిస్తోందని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా స్పష్టంచేశారు. స్వపరిపాలన, స్వరాష్ట్ర సాధన లక్ష్యాలతో తెలం గాణ ప్రాంత ప్రజలు చేసిన సుదీర్ఘ పోరా ట ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని, రాష్ట్ర ఏర్పాటుకు అమరులైన వారి త్యాగాలను స్మరిస్తూ... పోరా డిన ఉద్యమకారులను గౌరవిస్తూ ప్రభు త్వం ప్రజా పాలన స్ఫూర్తిని కొనసాగిస్తున్నదని తెలిపారు.ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం, ప్రతి విధానం, ప్రతి కార్యాచరణలో ప్రజల ఆత్మగౌరవం, సంక్షేమం, సామాజిక సమానత్వం పాటిస్తుందని, అదే ప్రజాపాలనకు గీటురాయి అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ప్రపంచంలోనే గుర్తింపు పొందిన రాష్ట్రం గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్‌తో ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఈ లక్ష్య సాధనకు బలమైన పునాదులు వేసేందుకు.. గత సంవత్సరం మా ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిం దని గుర్తు చేశారు.సోమవారం బడ్జెట్ సమావేశాలు తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపనతో ప్రారంభమయ్యాయి. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అసెంబ్లీ ఉభయ సభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగాన్ని మొదలుపెట్టారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయపథంలో కొనసాగుతున్నదని, ఆర్టీసీ బస్సు ల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం ద్వారా ఇప్పటివరకు 269.68 కోట్ల జీరో టికెట్లు ఇచ్చారని, రాష్ట్రంలో మహిళలు రూ.9,222 కోట్లకు పైగా ఆదా చేసుకున్నారని తెలిపారు.ఆర్థిక వ్యవస్థకు రోడ్‌మ్యాప్.'వికసిత్ భారత్ - 2047 విజన్'కు అనుగుణంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' డాక్యుమెంట్‌ను రూపొందించిందన్నారు. 2034 నాటికి వన్ ట్రిలి యన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని లక్ష్యంగా

వివరాలు2లో..


## కేంద్రం తీరువల్లే

# 'గ్యాస్ కష్టాలు

**ప్రతిపక్షాల ఆందోళన**

**ప్రభుత్వానిదే బాధ్యత : మల్లికార్జున్ ఖర్గే**

**ప్రజల వద్దకు వెళ్తే సంక్షోభం లోతు అర్థమవుతుంది :జాన్ బ్రిట్టాస్**



2 లో

## వారిది 'డ్రగ్స్' చరిత్ర

**మాదకద్రవ్యాలను వాడటం ఇదే మొదటిసారి కాదా?**

**పుట్టా మహేశ్, నమిత్‌శర్మల నమూనాల్లో ఇతర డ్రగ్స్ అవశేషాలు**



2 లో

# 19 మంది భారతీయుల అరెస్ట్

**యుద్ధంపై సోషల్ మీడియాలో పలువురు తప్పుడు పోస్టులు**

**35 మంది విదేశీయులపై చర్యలకు యూఏఈ ఆదేశం**


అబుధాభీ, మార్చి 16: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) 19 మంది భారతీయులు సహా 35 మందిని అరెస్టు చేయాల ని ఆదేశించింది. ఇజ్రాయెల్– అమెరికా ఇరాన్ యుద్ధం కారణంగా పెరుగుతున్న ప్రాంతీయ పట్టించే వీడియోలను ప్రచురించినందుకు ఈ అరెస్టులు జరిగాయి. ఇజ్రాయెల్, అమెరికా, ఇరాన్ మధ్య జరుగుతున్న

వివరాలు2లో..




## ఆస్కారొ'చ్చిందోచ్...

**సంబరంలా 98వ ఆస్కార్ పురస్కార వేడుక**



2 లో

## కటక్ ఆసుపత్రిలో అగ్నిప్రమాదం

కటక్, మార్చి 16: ఒడిశా రాష్ట్రం లోని కటక్ ఎస్‌సీబీ మెడికల్ కాలేజీలో సోమవారం ఉదయం ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో ఐసీయూలో చికిత్స పొందుతున్న 10 మంది రోగులు మంటలు అంటుకొని అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ఈ ప్రమాదంలో మరో 23 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదం 3 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. కాలేజీ ట్రామా కేర్ యూనిట్‌లోఈ ఘోర విపత్తు జరిగింది. దీంతో ఐసీయూ వార్డు మొత్తం పొగతో నిండిపోయింది. ఐసీయూలో వెంటిలేటర్‌పై చాలా మంది రోగులు చికిత్స పొందుతున్నారవీళ్లంతా అగ్నిప్రమాదంలో ఆహుతి అయ్యా రు. వెంటనే ఆసుపత్రి సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి ఫిర్యాదు చేయడంతో సహాయక చర్యలు ఘటన స్థలానికి వచ్చి వెంటనే ప్రారంభించారు. అయితే అప్పటికే 10 మంది చనిపోయారు. వారు పదుల సంఖ్య లో రోగులను బయటకు ప్రాణాలతో కాపాడి తీసుకు రాగాలిగారు. కొన్ని గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.లఘటనపై ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంఝీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీఎం ఘటన స్థలానికి చేరుకొని అక్కడి పరిస్థితిని పరిశీలిం చారు. క్షతగాత్రులను పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం ముఖ్యమంత్రి ప్రకటించారు. అలాగే ప్రమాదంపై కూడా విచారణకు ఆదేశాలు కూడా జారీ చేశారు. ఈ అగ్ని ప్రమాదానికి గల కారణం ప్రాథమికంగా ఎయిర్ కండిషన్ సిస్టంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగటం వల్లే జరిగిందా? లేకపోతే వైద్య పరికరాల వల్ల మంటలు అంటుకుని ఉండవచ్చా? అని ఆరా తీస్తున్నారు. ఉన్నతస్థాయి దర్యాప్తునకు సీఎం ఆదేశించారు.

## రాష్ట్రాభివృద్ధే అమరజీవికి నివాళి

మొదటి పేజి తరువాయి

రోజుల్లోనే ఆయన ప్రాణత్యాగంతో గుర్తింపు తీసుకువచ్చాం న్నారు. రాజధానిలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం తెలుగువారందరికీ గర్వకారణమని చెప్పారు. ఇంటింటికీ నీళ్లిచ్చే పథకానికి డిప్యూటీ సిఎం అమరజీవి జలధార పేరు పెట్టారని అన్నారు. 2019–24 మధ్యకాలంలో గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అసలు రాజధానే లేని విధంగా చేశారని అన్నారు. గత పాలకులు శ్మశానం అని, ఎడారి అని, అమరావతిలో రాజధాని ఉండకూడదని ప్రచారం చేసి రైతుల త్యాగాన్ని ఎవరూ గుర్తించకుండా చేశారని పేర్కొన్నారు. వారి త్యాగంతోనే రాజధాని ఏర్పాటైందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వేగంగా సాగుతోందని, పుష్కరాలకంటే ముందే దాన్ని జాతికి అంకితం చేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకునేలా అమరావతిని తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. గతంలో వ్యాపారాలు చేసుకునేందుకు వైశ్యులు భయపడాల్సిన పరిస్థితి వచ్చిందని, ఇప్పుడు స్వేచ్ఛగా చేసుకుంటున్నారని తెలిపారు. సంపాదించిన సొత్తులో కొంత దానధర్మాలకు ఖర్చుచేసే ఏకైకవర్గం ఆర్యవైశ్యులని పేర్కొన్నారు. వైశ్యులను వేర్వేరు పేర్లతో కాకుండా అందరినీ ఆర్యవైశ్యులుగా పరిగణించేలా జిఓ తీసుకువస్తామని అన్నారు. అందరం ఐక్యంగా పనిచేయడమే ఆయనకు అర్పించే నివాళని పేర్కొన్నారు వికసిత్ భారత్‌లో ఆంధ్రప్రదేశ్ నెంబర్‌వన్‌గా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఎవరిప్రాణత్యాగంమీద రాష్ట్రం ఏర్పడిందో ఆ మహనీయుడిని స్మరించుకోవడం అందరి కర్తవ్యం అన్నారు. పొట్టి శ్రీరాములు చరిత్రను భవిష్యత్‌తరాలు స్మరించుకునేలా సిఎం ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆయన పేరు పెడుతున్న జలధార పథకాన్ని రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేస్తామని చెప్పారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నీయులు పొట్టి శ్రీరాములు త్యాగాన్ని దేశం గుర్తుపెట్టుకుంటుందని వివరించారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఒక మంచి త్యాగం, ఒక జాతి గౌరవం ఒక దీక్ష ఒక రాష్ట్రం ఇవ్వన్నీ కలిపితే ఆంధ్రప్రదేశ్ అవుతుందన్నారు. 58 అడుగుల విగ్రహంతో ఆయన రాష్ట్రంలో జీవించి ఉన్నారని, తెలుగుజాతి ఆత్మగౌరవానికి గుర్తుగా దీన్ని నిర్మించామని పేర్కొన్నారు. మాజీ సిఎం రోశయ్య రాజకీయాల్లో స్టేట్స్‌మెన్ అని, రాజకీయాలకు అతీతంగా పనిచేశారని చెప్పారు. ఆయన్ను చూసి రాజకీయాల్లో పెరిగానని వివరించారు. పొట్టి శ్రీరాములు గుర్తుగా కాయిన్ విడుదలపై కేంద్రంతో చర్చిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమలశాఖ మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ తెలుగు మాట్లాడుతున్నామంటే అది శ్రీరాములు త్యాగఫలితమేనని పేర్కొన్నారు. మంత్రి సవిత మాట్లాడుతూ అమరావతి స్వర్ణాంధ్రగా మారాలంటే పొట్టి శ్రీరాములు లాంటి వారి త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ఉండాలని తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ మాట్లాడుతూ గాంధీజీ స్ఫూర్తితో పొట్టి శ్రీరాములు సత్యాగ్రహం చేసి రాష్ట్రం కోసం పనిచేశారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, అమరజీవి పొట్టి శ్రీరాములు ట్రస్ట్ ఛైర్మన్ దూండీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌కు చేరిన ఎల్పీజీ శివాలిక్

మొదటి పేజి తరువాయి

సోమవారం సాయం త్రం గుజరాత్‌కు చేరకుం టుందని షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా అంతకుముందే పేర్కొన్నారు. 80వేల మెట్రిక్ టన్నుల క్రూడ్‌ఆయిల్‌తో వస్తోన్న 'జగ్ లాడ్కీ' నౌక మంగళవారం భారత్‌కు చేరుకుంటుందని చెప్పారు.అలాగే పర్షియన్ గల్ఫ్‌కు పశ్చిమాన 22 భారత నౌకలు ఉన్నాయని, వాటిలో 616 మంది నావికులు సురక్షితంగా ఉన్నారని వెల్లడించారు. హో ర్ముజ్‌కు ఇరువైపులా వందలాది నౌకలు చిక్కుకుపోగా, ఈ జలసంధి ద్వారా భారత నౌకలు వెళ్లేందుకు అనుమతిస్తామని ఇరాన్ పేర్కొన్న విషయం విదితమే.. ఈ క్రమంలో భారత జెండాలున్న ఎల్పీజీనౌక లు రెండు రోజుల క్రితమే హోర్ముజ్ సంధిని దాటాయి. ఇందులో ఒకటి శివాలిక్ గుజరాత్‌కు చేరుకున్నది. మరొకటి నందాదేవి త్వరలోనే 45 వేల మెట్రిక్ టన్నుల గ్యాస్‌ను తీసుకుని రానుంది.

# జలసంధికి యుద్ధ నౌకలను పంపండి

వాషింగ్టన్, మార్చి 16: పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హోర్ముజ్ వద్ద ఇంధన రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అమెరికా, ఇజ్రాయెల్ నౌకలు వెళ్లకుండా దానిని ఇరాన్ మూసివేసింది. ఇరాన్ యుద్ధం కారణంగా దెబ్బతిన్న హోర్ముజ్‌ను సురక్షితంగా ఉంచేందుకు, ఇంధన రవాణాను క్రమబద్ధీకరించేందుకు ముందుకురా వాలని ట్రంప్ పలు దేశాలను కోరారు. అయితే ఆయా దేశాలు ట్రంప్ పిలుపును తిరస్కరించాయి. షరతులకు అంగీకరిస్తేనే వస్తామని చైనా పేర్కొనగా, 'మేం రాలేం.. మా నౌకలు అక్కడికి పంపడం లేదు' అని ఆస్ట్రేలియా, జాపాన్ తెలిపాయి.యుద్ధనౌకలను పంపడానికి ముందు అమెరికాతో చర్చిస్తామని దక్షిణ కొరియా చెప్పింది. దీంతో అగ్రరాజ్యానికి గట్టి ఎదురుదెబ్బ తగులుతోంది. ఆదివారం ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో మీడియాతో ట్రంప్ మాట్లాడుతూ.. హోర్ముజ్ ప్రాంతంలో చైనా ప్రయోజనాలే ఎక్కువని వ్యాఖ్యానించారు. ఆ జలసంధిని రక్షించేం దుకు ముందుకురావా లని బీజింగ్‌కు పిలుపునిచ్చారు. ఆ దేశం ఇచ్చే సమాధానాన్ని బట్టి బీజింగ్ పర్యటనకు వెళ్లాలా, వాయిదా వేయాలా అనే విషయంపై నిర్ణయం తీసుకుంటానని వెల్లడించిన విషయం తెలిసిందేఅయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన పిలుపును మిత్రదేశాలు తిరస్కరిస్తున్నాయి. ట్రంప్ పిలుపుపై చైనా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. హోర్ముజ్ రక్షణకు తాము ముందుకు రావాలంటే.. పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ ఇరువర్గాలకు సూచించారు. ఈ ఘర్షణల వల్ల అంతర్జాతీయ ఇంధన ప్రవాహం, ప్రాంతీయ శాంతి, ప్రపంచ స్థిరత్వం దెబ్బతిన్నా యని లిన్ జియాన్ పేర్కొన్నారు. యుద్ధం ఉద్రిక్తతలు మరింత ఉధృతం కాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని లిన్ జియాన్ అమెరికాకు సూచించారుప్రస్తుత ఘర్షణలు ఆగితేనే ప్రాంతీయ స్థిరత్వం సాధించగలమ పేర్కొన్నారు. ఈనెల చివరలో ట్రంప్ బీజింగ్ పర్యటన గురించి అమెరికాతో చర్చలు జరుగుతున్నాయన్నారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు మెరుగుపరుచుకోవడంలో ఈ పర్యటన కీలకపాత్ర పోషి స్తుందని ఆయన తెలిపారు. ఇరాన్ యుద్ధం కారణంగా దెబ్బతిన్న హోర్ముజ్‌ను సురక్షితంగా ఉంచేందుకు, అక్కడ ఇంధన రవాణా ను క్రమబద్ధీక రించేందుకు యుద్ధ నౌకలను మోహరించాలని ట్రంప్ ఏడు దేశాలను కోరారు. అయితే ఆయన పిలుపును ఆస్ట్రేలియా, జపాన్ తిరస్కరించాయి.హోర్ముజ్ వద్దకు 'మేం ఎలాంటి నౌకలనూ పంపడం లేదు' అని ఆస్ట్రేలియా వెల్లడించింది. జపాన్ నుంచి అలాంటి స్పందనే వచ్చింది. మారిటైమ్ సెక్యూరిటీ ఆపరేషన్లను పరిగణనలోకి తీసుకోవడం లేదని జపాన్ పేర్కొంది. యుద్ధ నౌకలను పంపించడంపై నిర్ణయం తీసుకునేముందు అమెరికాతో చర్చలు జరుపుతామని దక్షిణ కొరియా వెల్లడించింది. బ్రిటన్ కూడా ఈ విషయమై ఆచితూచి స్పందించింది. యుద్ధ నౌకలను పంపించే విషయంలో ట్రంప్‌తో చర్చిస్తున్నామని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ పేర్కొన్నారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీతో కూడా చర్చించినట్టు తెలిపారు.

# నెతన్యాహు తాజా వీడియో కూడా ఏఐదే!

మొదటి పేజి తరువాయి

నెతన్యాహు కిందకు చూసినప్పుడు ఆయ న ముఖం ఆకారం గుండ్రం నుంచి కోడిగుడ్డు ఆకారంలోకి మారిపోతోందని కొంద రు క్లోజప్ షాట్స్ షేర్ చేశారు. వీటన్నింటికీ తోడు గ్రోక్‌చాట్‌బాట్ స్పందిస్తూ.. ఆ వీడియో 100 శాతం అడ్వాన్స్డ్ ఏఐ డీప్ ఫేక్ అని తేల్చేసింది. ఇలాంటి సంఘటన నిజంగా జరగలేదు. దీనిని అన్–రిలీజ్డ్ ఏఐ టెక్నాలజీతో సృష్టించారని బదులివ్వడం చర్చనీయాం శంగా మారింది.ఈ వివాదం ముదురుతుండటంతో ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం రంగంలోకి దిగింది. ఇవన్నీ కేవలం ఫేక్ న్యూస్ అని.. ప్రధానమంత్రి పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని స్పష్టం చేసింది. ఆయన కాఫీ తాగిన సటాఫ్ కేఫ్ యాజమాన్యం కూడా నెతన్యాహు తమ వద్దకు వచ్చిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. అయినప్పటికీ.. ఏఐ యుగంలో నిజమేదో, అబద్ధమేదో తేల్చుకోలేక సామా న్య ప్రజలు అయోమయంలో పడ్డారు.

# బెంగాల్ సిఎస్, హోం సెక్రటరీ బదిలీ

మొదటి పేజి తరువాయి

కార్యదర్శి ని, డిజిపిని తొలగించడం. ఆయా రాష్ట్రాల్లోని బిజెపి నాయకులు కేంద్రప్రభుత్వం, ఎన్నికల సంఘంతో సమన్వయం చేసుకుని వారిని బదిలీ చేసి ఉండాలి' అని అన్నారు. 'ఉత్తరప్రదేశ్ ఎన్నికల సమయంలో డిజిపిని ఎప్పుడూ తొలగించలేదు. ఎన్నికల కమిషన్‌కు అనేకసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఎన్నికల్లో పోటీ చేసిన కుటుంబ సభ్యులకు చెందిన అధికారులను కూడా తొలగించలేదు' అని గుర్తుచేశారు. ఇసి బిజెపికి ఒక విభాగంగా పనిచేస్తోందని టిఎంసి ఎంపి కీర్తి ఆజాద్ ఆరోపించారు. ఉదయం 4 గంటలకు సిఎస్, డిజిపిలను బదిలీ చేయడం ఇసి తన అధికారాలను దుర్వినియోగం చేయ డంగా టిఎంసికు చెందిన మరో ఎంపి సాగరిక ఘోష్ విమర్శిం చారు. ఆదివారం బెంగాల్‌తో సహా నాలుగు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ఇసి ప్రకటించింది. దీని తరువాత కొన్ని గంటల్లో బెంగాల్ సిఎస్ నందిని చక్రవర్తి, హోం సెక్రటరీ జగదీష్ ప్రసాద్ మీనా, కొల్‌కతా పోలీస్ కమిషనర్ సుప్రాతిమ్ సర్కార్‌లను బదిలీ చేసింది. నూతన సిఎస్‌గా 1993 బ్యాచ్ ఐఎఎస్ అధికారి దుష్యంత్ నారియాలను, హోం సెక్రటరీగా 1997 బ్యాచ్ ఐఎఎస్ అధికారి సంఘమిత్ర ఘోష్‌ను నియమించింది. కొల్‌కతా పోలీస్ కమిషనర్‌గా అజరు కుమార్ నంద్‌ను నియమించింది.

# రాష్ట్ర అభివృద్ధిలో.. ప్రతి పౌరుడు భాగస్వామి

మొదటి పేజి తరువాయి

పెట్టుకున్నామని, 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పంతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. దేశ జాతీయ వృద్ధి రేటు 8 శాతం, ద్రవ్యోల్బణం 1.72 శాతంగా ఉందన్నారు.తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సుస్థిర వృద్ధి నమోదు చేస్తోందని, 2025–26లో రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) రూ. 17.82 లక్షల కోట్లు కాగా 10.7 శాతం వృద్ధి రేటు నమోదు చేసిందని తెలిపారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 4.99 శాతమని, రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 4,18,931కి చేరుకుందన్నారు. ఇదే సమయంలో, ద్రవోల్బణాన్ని 0.2 శాతానికి నియంత్రించింది. రాష్ట్రంలో ధరల స్థిరత్వం కొనసాగించిందని పేర్కొన్నారరెండేండ్లుగా ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఎన్నో చర్యలు చేపట్టిందని, నీటి పారుదల సదుపాయాలు మెరుగుపరిచిందని వెల్లడించారు. వ్యవసా య ఉత్పాదకత పెంచేందుకు అన్నదా తలకు పెట్టుబడి సాయం అందించటంతో పాటు రైతు సంక్షేమ పథకాలు అమలు చేసిందని, పారిశ్రామిక వృద్ధికి పెట్టుబడులను ప్రోత్సాహించిందని, ఐటీ, వాణిజ్యం, పర్యాటకంతో పాటు ఇతర రంగాలలో వృద్ధితో రాష్ట్రంలో సేవల రంగం విస్తరించడం వంటి సమిష్టి ప్రయత్నాలన్నీ రాష్ట్రంలో స్థిరమైన ఆర్థిక వృద్ధికి దోహదపడ్డాయన్నారు. అధునాతన నగరంగా.హైదరాబాద్ నగరానికి సిటీ ఆఫ్ లేక్ అండ్ రాక్స్ అనే పేరుందని, కోర్ అర్బన్ ఏరియాలో ఉన్న సరస్సులు, చెరువులు, ట్యాంకులను పునరుద్ధరించడానికి ప్రజా ప్రభుత్వం నడుం బిగించిందన్నారు. హైడ్రా ను ఏర్పాటు చేసి దాదాపు రూ. 60,000 కోట్ల విలువైన 1,045 ఎకరాలకు పైగా ఆక్రమణకు, కబ్జాలకు గురైన చెరువు భూ ము లు, ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీ నం చేసుకుందని, ఈ చర్యల ఫలితంగానే బతుకమ్మ కుంట, నల్ల చెరువు, బుమ్ రుక్ ఉద్ దౌలా చెరువులు, కుంటలు పూర్వ వైభవం తీర్చిదిద్దేందు కు 55 కిలోమీటర్ల మూసీ రివర్ ఫ్రంట్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టును ప్రజా ప్రభుత్వం చేపట్టిందని, ఉస్మాన్ వెల్లడించారుమూ సీ, ఈసా నదుల సంగమం వద్ద మహాత్మా గాంధీ బోధనలే కేంద్రీకృతంగా ప్రపంచ స్థాయి కేంద్రంగా దీన్ని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. రాను న్న కొన్ని సంవత్సరాల్లో తె లంగాణ పశ్చిమ ప్రాంతంలో ఉన్న కొడంగ ల్ ఏరియా ఇండస్ట్రీయల్ హబ్‌గా మారనుందని, ఈ ప్రాంతాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసేందుకు రాబోయే రేడియల్ రోడ్డు వెంట మల్టీ ప్రొడెక్ట్ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తుందన్నారు

## వారిది 'డ్రగ్స్' చరిత్ర

హైదరాబాద్: భారాస మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌తోపాటు అతని స్నేహితుడు నమిత్‌శర్మల మత్తు చరిత్ర కొత్త అనుమానాలు రేకెత్తిస్తోంది. మత్తు మందులు వాడే అలవాటు వీరికి గతంలోనూ ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దిల్లీ వాసి నమిత్‌శర్మ, ఏలూరు ఎంపీ మహేశ్‌ల నుంచి సేకరించిన నమూనాల్లో ఇతర మాదకద్రవ్యాల అవశేషాలు కూడా లభించడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. వాస్తవానికి తాజా కేసు దర్యాప్తుతో దీనికి సంబంధం లేకపోయినప్పటికీ మత్తుమందుల సరఫరా మూలాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే పోలీసులు పాత విషయాలనూ తవ్వితీయబోతున్నారు. పార్టీలో తాము డ్రగ్స్ వాడలేదని నిందితులు తొలుత బుకాయించినప్పటికీ పోలీసుల పరీక్షల్లో మొత్తం 11 మందిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది.ఇందులో నమిత్‌శర్మ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్, కొకైన్ ఆనవాళ్లు లభించాయి. పుట్టా మహేశ్ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్ ఆనవాళ్లు దొరికాయి. మిగతా నలుగురూ కొకైన్ వాడినట్లు తేలింది. పోలీసులు ప్రశ్నించినప్పుడు తాను శిమ్లా నుంచి కొకైన్ తీసుకొచ్చానని బెంగళూరుకు చెందిన కౌషిక్ రవి వెల్లడించాడు. వారి సోదాల్లోనూ కొకైన్ మినహా ఇతరత్రా మత్తుమందులేవీ అక్కడ దొరకలేదు. కానీ, నమిత్‌శర్మ, పుట్టా మహేశ్‌ల నమూనాల్లో మాత్రం ఇతర మాదకద్రవ్యాల ఆనవాళ్లు లభించాయి. వారిద్దరూ వీటిని శనివారం జరిగిన పార్టీలో తీసుకున్నారా...? అంతకుముందే వాడారా..? అనే వివరాలన్నీ తదుపరి దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు చెబుతున్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో చిక్కిన వారందరికీ కొంతకాలంగా మత్తుమందులు వాడే అలవాటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు.కౌశిక్ రవి తెచ్చిన కొకైన్ బరువెంత?తాను వ్యాపారం నిమిత్తం శిమ్లా వెళ్లినపుడు రూ.15 వేలు పెట్టి కొకైన్ కొన్నట్లు కౌశిక్ రవి పోలీసులకు వెల్లడించాడు. ఘటనా స్థలంలో 0.26 గ్రాములు స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురు కొకైన్ తీసుకున్నట్లు తేలింది. సాధారణంగా దేశీయ మార్కెట్లో గ్రాము కొకైన్ విలువ రూ.10 వేల వరకు ఉంటుంది. కౌశిక్ చెప్పిన లెక్క ప్రకారం... గ్రామున్నర కొకైన్ తెచ్చి ఉండాలి. కానీ ఐదుగురు అప్పటికే వాడారు. వాడని కొకైన్ కొంత దొరికింది. ఐదుగురు వాడాక కూడా ఇంకాస్త మిగిలిందంటే కౌశిక్ చెప్పినదానికంటే ఇంకాస్త ఎక్కువే తెచ్చి ఉంటారని అనుమానిస్తున్నారు. ఒకవేళ కొకైన్ 20 గ్రాముల కంటే ఎక్కువ దొరికినా, వాడినట్లు నిర్ధారణ అయినా నిందితులను చట్టప్రకారం అరెస్టు చేయవచ్చు.

## కేంద్రం తీరువల్లే 'గ్యాస్ కష్టాలు

న్యూఢిల్లీ : దేశంలో నెలకొన్న వంట గ్యాస్ సంక్షోభంపై ప్రతిపక్షాలు పార్లమెంటులో ఆందోళన చేపట్టాయి. సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రతిపక్ష నేతలు విమర్శించారు. సోమవారం వంట గ్యాస్ సంక్షోభంపై రాజ్యసభ దద్దరిల్లింది. జీరో అవర్‌లో రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. వంట గ్యాస్ కొరత లేదని ప్రభుత్వం చెబుతున్న మాటలు తప్పని వాస్తవ పరిస్థితులు నిరూపిస్తున్నాయని చెప్పారు. గల్ఫ్ యుద్ధం, హోర్ముజ్ జలసంధి దిగ్బంధనం వల్ల ఏర్పడిన ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గ్యాస్ సమస్య మధ్య తరగతి, రెస్టారెంట్లు, హాస్టళు ,, వాణిజ్య వినియోగదారులను ప్రభావితం చేస్తోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎల్‌పిజి లభ్యత, ధర స్థిరత్వం తీవ్రమైన సమస్యలుగా మారాయనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. హోర్ముజ్ జలసంధి దిగ్బంధనంతో తలెత్తిన ఇంధన సంక్షోభాన్ని పరిష్కరించడంలో ప్రభుత్వం సరిగ్గా వ్యవహరించలేదని, దేశవ్యాప్తంగా వంట గ్యాస్ సిలిండర్ల తీవ్ర కొరతకు ప్రభుత్వమే కారణమని విమర్శించారు. రెస్టారెంట్లు, హాస్టళ్లు, కమ్యూనిటీ కిచెన్‌లను మూసివేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. వైపు వంట గ్యాస్ సిలిండర్లను అధిక ధరలకు అమ్ముతున్నారని పేర్కొన్నారు. ఎల్‌పిజి సరఫరాపై కేంద్రం ముందస్తు ప్రణాళిక వేసుకుని ఉంటే, ఈ పరిస్థితి తలెత్తేది కాదని పేర్కొన్నారు. ఖర్గే ఎరువుల సరఫరా కొరతను కూడా ఎత్తిచూపారు. సిలిండర్ కోసం వెయిటింగ్ సమయాన్ని కూడా 21 నుంచి 25 రోజులకు పెంచారని, ఇది బ్లాక్ మార్కెటింగ్‌కు దారి తీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోలియం మంత్రి హరిదీప్ సింగ్ పూరి దేశంలో ఎల్‌పిజి సరఫరాపై తప్పుడు సమాచారం ఇస్తున్నారని అన్నారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, సభా నాయకుడు జెపి నడ్డా స్పందించారు. జీరో అవర్‌లో సభ్యులు ప్రజా సమస్యలు లేవనెత్తాల్సిన అవసరం ఉందని, ఛైర్మన్ జోక్యం చేసుకోవాలని నడ్డా కోరారు. సభలో తీవ్రమైన అంశాలపై చర్చలు జరుగుతున్నప్పుడు వాటిపై శ్రద్ధ పెట్టకుండా ప్రతిపక్షాలు గందరగోళం సృష్టిస్తున్నాయని ఆరోపించారు. ప్రతిపక్షాలు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా, వంట గ్యాస్ సంక్షోభం విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడిని కొనసాగించారు. ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగుతుండగానే, ఛైర్మన్ సిపి రాధాకృష్ణన్ ప్రసంగాన్ని ముగించాలని ఖర్గేను కోరారు. జెపి నడ్డా ప్రతిపక్షాలపై ఎదురుదాడికి దిగారు. క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా రాజకీయాలు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని అన్నారు. ఈ సంక్షోభం దేశం వల్ల కాదని, ప్రపంచ వ్యాప్తంగా కారణాల వల్లే తలెత్తిందని పేర్కొన్నారుప్రజల వద్దకు వెళ్తే సంక్షోభం లోతు అర్థమవుతుంది

# ఆస్కారొ'చ్చిందోచ్...

తొలిసారి ఆస్కార్ నామినేషన్ దక్కింది.... హ్యాపీ. కానీ అవార్డు మాత్రం రాలేదు. సర్లే మళ్లీ వస్తుందిలే అనే ఆశ. అలానే ప్రతిసారీ జరిగితే... పదుల సంఖ్యలో నామినేషన్లు వచ్చినా అవార్డు కలగానే మిగిలితే... ఇంకెప్పుడు అవార్డు అందుకునేది... ఈసారైనా వస్తుందా? అనుకుంటుండగానే... ఆస్కార్ వేదికపై పేరు వినిపిస్తే ఎలా ఉంటుంది? ఎగిరి గంతేసి నాకు ఆస్కారొచ్చిందోచ్.... అంటూ గట్టిగా అరవాలనిపిస్తుంది. కాస్త అటూఇటూగా ఇదే ఫీలింగ్ దర్శకుడు పాల్ థామస్ అండర్సన్‌ది. ఒకటొస్తేనే ఆనందం అంటే ఆయన సినిమాకి ఆరొస్తే.. ఆ సంబరానికి ఆకాశమే హద్దు. ఉత్తమ నటుడు, ఉత్తమ నటిగా తొలిసారి అవార్డులు అందుకున్న మైఖేల్ బి.జోర్డన్, జెస్సీ బక్లీ కూడా అంతే ఆనందంతో పరవశించిపోయారు.వీళ్లే కాదు ఈసారి ఆస్కార్ ప్రతిమను అపురూపంగా అందుకునే అవకాశం దక్కిన అందరిలోనూ ఇంతే సంతోషం. ఒక్కసారైనా ఆస్కార్ అందుకోవాలనే కల నెరవేరిన వేళ మాటలు చాలవు. అందుకేనేమో ఉత్తమ నటుడి అవార్డు అందుకున్నాకా భావోద్వేగానికిలోనై మైఖేల్ కళ్లు చెమ్మగిల్లాయి. ఇలాంటి అరుదైన క్షణాలు ఆస్కార్ వేడుకల్లో ఎదురవుతూనే ఉంటాయి. కానీ ప్రతిసారీ కొత్తగానే ఉంటుంది. అందుకే జీవితానికో ఆస్కార్ అంటూ కలలు కంటుంది ప్రపంచ చిత్రసీమఅందమైన గందరగోళానికి అంకితంంరీర్‌లో ఎన్నో ఆడిషన్‌లు, తిరస్కరణలు ఎదురైనా వెనకడుడు వేయకుండా ఈ ఏడాది ఆస్కార్ బరిలో ఉత్తమ నటిగా నిలిచింది జెస్సీ బక్లీ. 'హామ్నెట్' చిత్రంలో ఆమె నటనకుగానూ ఈ పురస్కారం వరించింది. క్లోయ్ జావో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో విలియం షేక్‌స్పియర్ భార్య ఆగ్నెస్ హాత్వేగా నటించింది జెస్సీ. దాంపత్య బంధం, బిడ్డ చనిపోయాక ఓ తల్లి పడే వేదనని ఈమె ఆగ్నెస్ పాత్రకు తన తొలి ఆస్కార్‌ని సొంతంమదర్స్ డే కాబట్టి నేను దీనిని నిత్యం తల్లుల మనసులో ఉండే అందమైన గందరగోళానికి అంకితం చేయాలనుకుంటున్నాను. మనమంతా సమాజంలో ఎదురైన అన్ని రకాల అసమానతలకు ఈ పాత్రలో నన్ను గుర్తించినందుకు ధన్యవాదాలు. గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారమైఖేల్ ద్విపాత్రాభినయానికి పట్టహాలీవుడ్‌లో విజయవంతమైన కలయిక దర్శకుడు ర్యాన్ కూగ్లర్, హీరో మైఖేల్ బి.జోర్డన్‌లది.

## 19 మంది భారతీయుల అరెస్ట్

మొదటి పేజి తరువాయి

యుద్ధం కారణంగా పశ్చిమాసియా లో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో 'తప్పుదారి పట్టించే, కల్పిత కంటెంట్' ఉన్న వీడియో క్లిప్స్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో అధికారులు అరెస్టు చేసిన 35 మందిలో 19 మంది భారతీయులు ఉన్నారు.ముఖ్యంగా, అధికారులు గతంలో నివాసితులకు పదే పదే హెచ్చరికలు జారీ చేశారు, దాడి ప్రదేశాలను చిత్రీకరించవద్దని, అడ్డగింపుల ఫుటేజ్ ను పంచుకోవద్దని లేదా ధృవీకరించని సమాచారాన్ని ఆన్‌లైన్‌లో ప్రసారం చేయవద్దని కోరారు. ఆదివారం యుఏఈ అటార్నీ జనరల్ డాక్టర్ హమద్ సైఫ్ అల్ షంసీ వివిధ దేశాలకు చెందిన 25 మందిని అరెస్టు చేయాలని, వారు విచారణను ఎదుర్కోవాలని ఆదేశించారు. తాజా జాబితాలో 17 మంది భారతీయులు సహా వివిధ దేశాలకు చెందిన 25 మంది వ్యక్తుల పేర్లు వివిధ ఆరోపణల కింద ఉన్నాయి.

## 10వ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎం ఈ ఓ శివరాణి



**భీమునిపట్నం, ప్రజాస్వామ్యం**

భీమిలి మండలం లోని పలు పదవ తరగతి పరీక్షా కేంద్రాలను మండల విద్యాశాఖ అధికారిణి 1 ఎం. శివరాణి పరిశీలించారు. పరీక్షల ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో పరిశీలించారు. ఈ సందర్భంగా భీమునిపట్నం శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తపరిచారు. తరగతి గదులు, రూమ్ ప్లాన్ , మంచినీటి సదుపాయం , వెంటిలేషన్ పరిశీలించారు. సోమవారం నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపర్డెంట్ ఈ. భవాని, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ రెడ్డిపల్లి అప్పలరాజు పాల్గొన్నారు.

## 10 వ తరగతి విద్యార్థుల కు పరీక్ష పాడ్స్ పంపిణీ



**తగరపువలస, ప్రజాస్వామ్యం**

స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జి.వి.యం.సి ఉన్నత పాఠశాల చిట్టివలస నందు పదవ మరియు 9వ తరగతి విద్యార్థులకు 100 ఎగ్జామ్ ప్యాడ్స్ తగరపువలస మణికంఠ స్వీట్స్ బేకరీ అధినేత ఆదిమూలం సత్యనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.జగన్నాథ స్వామి ఆధ్వర్యంలో అందజేశారు. పదో తరగతి విద్యార్థులందరికీ సత్యనారాయణ శుభాకాంక్షలు తెలియజేస్తూ బాగా చదివిన విద్యార్థులకు తమ తరఫున సహాయం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ మణికంఠ స్వీట్స్ వారు పేదలకు అనాధలకు, వృద్ధులకు చేస్తున్న సేవా కార్యక్రమాలు అమోఘమని బాగా చదివే విద్యార్థులను వారు ప్రోత్సహించే విధానం చాలా బాగుంటుందని తెలిపారు. ఎవరికి ఏదైనా అవసరమైతే అందుబాటులో ఉండే మణికంఠ స్వీట్స్ వారికి సీనియర్ జీవశాస్త్ర ఉపాధ్యాయుడు ఎస్.జగదీష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, సునీత, రాజ్యలక్ష్మి, మహాలక్ష్మి, రాంబాబు, పీఈటి ప్రతాప్, మేరీ గోల్డ్, సూర్య మహేశ్వరరావు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వం.



**ప్రజాస్వామ్యం/ సాలూరు/మార్చి 16:**

గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వం. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు సుబ్బరావమ్మ వెల్లడి. దేశంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు చేస్తుందని, ఈ నిర్ణయాలను గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న కూలీలందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కే సుబ్బరావమ్మ పిలుపునిచ్చారు. మన్యం జిల్లా పర్యటనలో భాగంగా సాలూరు మండలం తాడంగి వలస గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనులను పరిశీలించి, అనంతరంకూలీలను ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో కూలి పనులు లేక ,సుదూర ప్రాంతాలకు వలసలు పోయిన నేపథ్యంలో సిపిఎం మరియు కమ్యూనిస్టు పార్టీలు అండతో నాడు గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం రూపు దాల్చిందని తెలిపారు.అలాంటి పథకానికి నేడు బిజెపి మరియు ఎన్ డి ఏ కూటమిలోని పార్టీలు మరిన్ని నిధులు ఇచ్చి లక్ష్యాలు పెంచాల్సినటువంటి కర్తవ్యాన్ని పక్కనపెట్టి,కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయింపులో బాధ్యతనుండి తప్పుకునేలా నిర్ణయం చేశాయని, దీనివలన పథకంలోని కూలీలకు కూలి గిట్టుబాటు కాక, పనులు సరిపడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని,ఈ అంశాన్ని ప్రశ్నించాల్సిన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నోరెత్తకుండా ఉండడంఉపాధి కూలీలకు అన్యాయం చేయడమే అవుతుందని విమర్శించారు. ఇప్పటికే యూరప్ దేశాల్లో జరుగుతున్న యుద్ధాలతో ధరల పిడుగు భారతదేశంలో పేద వర్గాలపై మరోసారి పెట్రోల్, డీజిల్, ఆయిల్, గ్యాస్ పేరుతో దాడి చేయడానికి సిద్ధపడిందని వాటిని నిలువరించలేని స్థితిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని విమర్శించారువెంటనే పాత ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాన్ని ప్రకటించాలని లేకుంటే ఉపాధి కూలీల అందరితో భవిష్యత్తులో పోరాటానికి సిద్ధపడతామని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కే గంగు నాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో వెనుకబడిన జిల్లాలుగా మన్యం, శ్రీకాకుళం, విజయనగరం ఉంటాయని, పారిశ్రామికంగా ఎలాంటి అభివృద్ధి లేక ఉపాధి అవకాశాలు లేని పరిస్థితి ఉందని, ఉపాధి హామీ పనులే ప్రధాన ఉపాధిగా ఉన్న ఈ జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల మరిన్ని గడ్డు రోజులు వచ్చే పరిస్థితి ఉందని విమర్శించారు సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఎన్వై నాయుడు, జిల్లా కమిటీ సభ్యులు ఎం శ్రీను కే. ఈశ్వరరావు పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# త్యాగధనుడు, నిత్యస్మరణీయుడు పొట్టి శ్రీరాములు

**ప్రజాస్వామ్యం, విజయనగరం**

తెలుగు వారి ఔన్నత్యానికి ప్రతీక, త్యాగధనుడు, పొట్టి శ్రీరాములు నిత్య స్మరణీయుడని మాన్సాస్ కరస్పాండెంట్ డాక్టర్ కె వెంకటలక్ష్మీపతిరాజు పేర్కొన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో కోటలో గల మోతీమహల్‌లో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు వంటి నిస్వార్థపరులైన దేశభక్తులు పది, పన్నెండుమంది తన అనుచ రులుగా ఉంటే స్వరాజ్యాన్ని ఏనాడో సాధించి ఉండేవాణ్ణి అని మహాత్మా గాంధీ చెప్పిన మాటలను ప్రస్తావించారు. తన ప్రాణాన్ని తృణప్రాయం గా త్యజించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు పట్టుదలను, కార్యదీక్షను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ముందుగా మహారాజా అటానమస్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం సాంబశివరావు జ్యోతి ప్రజ్వలనం చేసి మాట్లాడుతూ స్వార్థ రాహిత్యం, పట్టుదల, నిరాడంబరత, మొక్కవోని నమ్మకం, ఆగని పరిశ్రమ, సూక్ష్మమైన బుద్ధి వంటి అంశాలు పొట్టి శ్రీరాములు నుండి నేటి యువత అలవరుచుకోవాలని అన్నారు. సమితి అధ్యక్షులు గురుప్రసాద్ మాట్లాడుతూ పురాణాలలో మనం విన్న దధీచి,శిబి చక్రవర్తి కంటే పొట్టి శ్రీరాములు గొప్పవాడని, త్యాగనిరతికి ప్రతీకగా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా



కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలకు, పొట్టి శ్రీరాములు జీవితవిశేషాలపై ప్రత్యేకంగా పేపర్ ప్రెజెంటేషన్ విద్యార్థులకు పతకాలను, బహుమతులను, ప్రశంసాపత్రాలను ప్రదానం చేసారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన సాంస్కృతిక ఉత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. సుమారు 110 మంది విద్యార్థులు చేసిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కుసుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమంచి సుబ్బారావు, వనితావాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు సుభద్రాదేవి, లక్ష్మీ రామదాసు, దాసరి పద్మ, సమైక్య భారతి సమన్వయర్త కన్నయ్య, అధ్యక్షులు సత్యనారాయణ,ధవళ సర్వేశ్వరరావు, కాగుపాటి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల తెలుగు విభాగం అధిపతి డాక్టర్ ఎన్ సూర్యకాంతి సమన్వయకర్తగా వ్యవహరించారు.

# అమర జీవి పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులు

**జిల్లా కలెక్టర్ - ఎస్.రామ సుందర్ రెడ్డి**

**ప్రజాస్వామ్యం / విజయనగరం:**

స్వర్గీయ పొట్టి శ్రీరాములు 125 వ జయంతి ఉత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూల మాలలు వేసి సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్ రాం సుందర్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. అమరావతి లో పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ , ఆర్య వైశ్య సంఘం





సభ్యులు తిలకించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ తో పాటు సి.పీ.ఓ బాలాజీ, ఆర్య వైశ్య సంఘం సభ్యులు రవ్వ శ్రీనివాస్, బండారు చంద్ర శేఖర్, ఎస్ వి ఎన్ శివ, కాపుగంటి ప్రకాష్, చెరుకూరి నాగార్జున, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## భీమిలి అభివృద్ధికి గంటా రవితేజతో చేతులు కలిపిన పలు స్వచ్ఛంద సంస్థలు

**ప్రజాస్వామ్యం భీమిలి**

టిడిపి క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో టీడీపీ యువనేత గంటా రవితేజ ఆదివారంకీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సమాజ సేవలో ఎన్జీఓల పాత్రపై విస్తృతంగా చర్చించడంతో పాటు, భీమిలి అభివృద్ధి కోసం స్వచ్ఛంద సంస్థలు మరింత సమన్వయంతో టీంగా ఏర్పడి పనిచేయాల్సిన అవసరాన్ని గంటా రవితేజ సూచించారు. ఈ సమావేశానికి విచ్చేసిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భీమిలి అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సలహాలు సూచనలు ఎంతో ఓపికగా విని, ఎక్కడ అవసరం ఉన్నా తన తరపున సాయం తప్పకుండా చేస్తానని రవితేజ పేర్కొన్నారు. సేవా భావంతో పనిచేస్తున్న సంస్థలు అన్ని కలిసి పనిచేస్తే భీమిలిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. భీమిలి ప్రజలకు



తాము ఎంతగానో రుణపడి ఉన్నామని, రాజకీయాలకు అతీతంగా "మన ప్రజలు-మన బాధ్యత" అనే నినాదంతో భీమిలి ప్రజల అభివృద్ధికై కలసి ముందుకు సాగుదామమి గంటా రవితేజ కోరారు. కాగా ఈ నినాదాన్ని బలపరుస్తూ సమావేశానికి విచ్చేసిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కరతాళ ధ్వనులు చేస్తూ వారి అంగీకారాన్ని తెలిపారు. ఈ సమావేశానికి సుందరమ్మ రామన్న చెట్టి వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ చెట్టి అశోక్ చక్రవర్తి హాజరై చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న పలు సేవ కార్యక్రమాలు గురించి వివరించారు ఈ సమావేశంలో సుమారు 36 స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు పాల్గొన్నారు

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**--- నియోజకవర్గంలో 11 మందికి చెక్కుల పంపిణీ**

**మంత్రి - కొండపల్లి శ్రీనివాస్**

**ప్రజాస్వామ్యం / గజపతినగరం:**

ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ఒక వరమని రాష్ట్ర ఎం.ఎస్ .ఎం.ఈ, సర్ప్ ,ఎన్ ఆర్ ఐ. వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరం నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంత్రి కొండపల్లి సోమవారం నాడు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ అనారోగ్యం , ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఖరీదైన వైద్యం చేయించుకోలేని నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మొత్తం 11 మంది లబ్ధిదారులకు రు. 6,60,901 చెక్కులను ఆయన పంపిణీ చేశారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ త్వరగా నిధులు అందేలా కృషి చేస్తామని





మంత్రి కొండపల్లి హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో గంట్యాడ మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు, గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కరరావు, నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు , లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. తమకు ఆర్థిక వెసులుబాటు కల్పించినందుకు లబ్ధిదారులు మంత్రి కొండపల్లికి కృతజ్ఞతలు తెలిపారు.

## వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా... ప్రజల చేతిలోనే ప్రభుత్వ సేవలు

**జిల్లా కలెక్టర్ - ఎస్.రాంసుందర్ రెడ్డి**

**ప్రజాస్వామ్యం / విజయనగరం:**

వాట్సాప్ గవర్నెన్స్, మన మిత్ర యాప్ ల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ అయ్యాయని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలచేతిలో ప్రభుత్వం పేరుతో ప్రజలకు సుమారు 300 రకాల ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం రూపొందించిన వాట్సాప్ డిస్ప్లే స్కానర్ స్టాండ్‌ను కలెక్టరేట్ పోర్టికో వద్ద ఏర్పాటు చేసారు. దీనిని సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ స్టాండ్లోని స్కానర్‌ను స్కాన్ చేయడం ద్వారా ప్రభుత్వ సేవలన్నీ వాట్సాప్‌లో ప్రత్యక్షం అవుతాయని చెప్పారు. అలాగే నేరుగా 9552300009 వాట్సాప్ నెంబర్‌ను సేవ్ చేసుకోవడం ద్వారా



కూడా ఈ సేవలన్నిటినీ పొందవచ్చునని కలెక్టర్ సూచించారు. ఈ వాట్సాప్ డిస్ప్లే స్కానర్ స్టాండ్లను అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజలకు అందుబాటులో ఉంచి, ప్రభుత్వ సేవలపై అవగాహన కల్పించాలని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఏ.డి పి.గోవిందరాజులను కలెక్టర్ ఆదేశించారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు

**మాల్ ప్రాక్టీస్ కు తావులేకుండా పకడ్బందీగా పరీక్షల నిర్వహణ**



**ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 16 :**

పదో తరగతి పబ్లిక్ పరీక్షలను జిల్లాలో అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా జరుగుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా విద్యా శాఖ, సమన్వయ శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సోమవారం పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలోని బెళగాం చర్చి సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ డి.వి.ఎం. హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలోని గదులను పరిశీలించిన జేసీ, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేసవి దృష్ట్యా విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, గదుల్లో వెలుతురు, ఫ్యాన్ల సౌకర్యం ఉండేలా చూడాలని సూచించారు. ఇన్విజిలేటర్లు తమ విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, మాల్ ప్రాక్టీస్ కు తావులేకుండా పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లను, సిబ్బంది హాజరును ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకే

**'వాట్సాప్ గవర్నెన్స్' బోర్డులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి**



**ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 16 :**

ప్రభుత్వ సేవలను మరింత సులభంగా, పారదర్శకంగా ప్రజలకు అందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'వాట్సాప్ గవర్నెన్స్' స్టాండింగ్ బోర్డులను జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి సోమవారం ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా జిల్లాకు 81 స్టాండింగ్ బోర్డులు మంజూరయ్యాయని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. బాలమన్ సింగ్ కలెక్టరుకు వివరించారు. ఈ బోర్డుపై ఉన్న ఌ= కోడ్ లేదా వాట్సాప్ నంబర్ (95523 00009) ద్వారా ప్రజలు ఒకే ఒక్క మెసేజ్‌తో దాదాపు 300కు పైగా ప్రభుత్వ సేవలను పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ బోర్డులను ప్రజలు ఎక్కువగా సందర్శించే ప్రాంతాలైన గ్రామ/వార్డు సచివాలయాలు, బస్టాండ్లు మరియు ఇతర జనసమూహ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా, ఇంటి నుంచే తమ మొబైల్ ద్వారా ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల చేతిలో ప్రభుత్వం అనే నినాదంతో దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ వినూత్న డిజిటల్ గవర్నెన్స్ అమలు అవుతోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సమాచార శాఖ అధికారులు ఎం.గజపతిరావు, జి.వి.రవికుమార్, ఇతర సిబ్బంది మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గృహ అవసర గ్యాస్ సరఫరాపై ఆందోళన వద్దు

**జిల్లా పౌరసరఫరాల అధికారి - జి.మురళీనాథ్**

**ప్రజాస్వామ్యం / విజయనగరం:**

జిల్లాలో గృహ అవసరాలకోసం డోమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుందని జిల్లా పౌర సరఫరాల అధికారి జి. మురళీనాథ్ తెలిపారు.జిల్లాలో ప్రస్తుతం 18,975 గ్యాస్ సిలిండర్లు స్టాక్‌లో ఉన్నాయని, అదనంగా మరో 18 వేల సిలిండర్లకు ఇండెంట్ పెట్టినట్లు అవి వెంటనే సరఫరాకు మూడు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల సేల్స్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.ఈరోజు విజయనగరంలోని స్వామి గ్యాస్ ఏజెన్సీ ద్వారా కూడా వినియోగదారులకు డోమెస్టిక్ సిలిండర్ల సరఫరా జరిగినట్లు తెలిపారుఇటీవల వినియోగదారులు గడువు కన్నా ముందుగానే బుకింగ్ చేయడం వల్ల డిమాండ్ తాత్కాలికంగా పెరిగిందని, అయితే బుక్ చేసిన రెండు నుంచి మూడు రోజుల్లోనే సిలిండర్లను డెలివరీ చేస్తున్నామని తెలిపారు. అందువల్ల గ్యాస్ వినియోగదారులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు.గ్యాస్ సరఫరాపై ఎటువంటి ఫిర్యాదులు లేదా సందేహాలు ఉన్నట్లయితే జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సూచించారు. ఇందుకు 9000918681, 8074400947 నంబర్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్ ద్వారా గ్యాస్ సరఫరా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు.అదేవిధంగా హాస్టల్స్, ఆసుపత్రిలు, అంగన్వాడీ కేంద్రాలకు, మధ్యాహ్న భోజన పథకానికి వారి ఇండెంట్ ప్రకారం గ్యాస్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్న ప్రకాశం జిల్లా పోలీసులు

**ప్రజాస్వామ్యం ప్రకాశం జిల్లా మార్చి 16.**

పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా, సాఫీగా జరగడానికి పోలీస్ శాఖ తరపు నుండి అన్ని కట్టుదిట్టమైన చర్యలుమార్చి 16 నుండి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరుగుతున్న నేపథ్యంలో, ప్రకాశం జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు మరియు సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ఉన్న పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నారుపరీక్షలు వ్రాసే విద్యార్థులు ఎలాంటి సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచీలు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు (ఫ్రిస్కింగ్) నిర్వహిస్తున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు చేస్తూ, కేంద్రాల సమీపంలో ఎవరూ గుంపులుగా గుమికూడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు డ్రోన్‌ల ద్వారా నిఘా ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు మరియు పరీక్షలకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతరులు ఎవరూ ఉండకుండా పర్యవేక్షిస్తున్నారు. పరీక్షా కేంద్రాల్లో మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో పరీక్షలు ముగిసేంతవరకు జిరాక్స్/ప్రింటింగ్ సెంటర్లు మూసివేయించే విధంగా కూడా చర్యలు తీసుకుంటున్నారుపరీక్షలు కొనసాగుతున్నంతసేపు మొబైల్ పెట్రోలింగ్ బృందాలు నిరంతరం ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల సమయంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షలు ముగిసిన అనంతరం ప్రశ్నపత్రాల



తరలింపు మరియు సమాధాన పత్రాలను డిపాజిట్ చేయుటకు పటిష్టమైన ఎస్కార్ట్ ఏర్పాటు చేశారు. ప్రతిరోజు పరీక్షలు పూర్తయ్యేవరకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా, సాఫీగా జరగేందుకు పోలీస్ శాఖ తరపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.

## రైతన్న- మీకోసం కార్యక్రమాన్ని రైతు సేవ కేంద్రాల్లో నిర్వహించిన ఏవో అనురాధ



ప్రజాస్వామ్యం/పాచిపెంట,మార్చి 16: ఈరోజు పాచిపెంట మండలం పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతన్న-మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గౌరవ మండల వ్యవసాయ అధికారి పండా అనురాధ గారు పణుకువలస రైతు సేవ కేంద్రం పరిధిలోని పెద్ద చీపురు వలస గ్రామం, పి.కోనవలస గ్రామం మరియు కోటికిపెంట రైతు సేవ కేంద్ర పరిధిలోని గరెల్లవలస గ్రామంలో పాల్గొన్నారు. వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ పథకాలు (అన్నదాత సుఖీభవ ,పీ.ఎం కిసాన్) 3వ విడత నగదు జమ కావడం గురించి, అలాగే ఎల్ నినో ప్రభావం వల్ల రాబోవు రోజుల్లో వర్షాలు తక్కువగా ఉంటాయని రైతులకు సూచించారు. రైతులు తమ పొలాల్లో యూరియా వాడకాన్ని తగ్గించి, నానో యూరియాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. అలాగే డ్రోన్ ద్వారా ఎరువులను, పురుగుమందులను చల్లే సదుపాయం కూడా మన మండలంలో ఉన్నది కావున రైతు సోదరులందరూ డ్రోన్ ని కూడా వినియోగించుకోవాలని తెలియజేశారు. అలాగే రాబోయే ఖరీఫ్ సీజన్ కి ముందు రైతులు తమ పొలాల్లో ౹ావీణా౹ాతీవ వీశీఅంశీశీఅ ఐతీఎ ౹ాశీషఅఅస్త్ర) విత్తనాలను చల్లుకొని, భూసారం పెంచి తద్వారా పొలాల్లో రసాయన ఎరువుల వాడకం తగ్గించి, దిగుబడిని పెంచుకోవాలని కోరడమైనది. రైతుల నుండి వచ్చిన గ్రీవెన్స్‌ను రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు ఆదేశించడం అయినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండల అధికారి వారు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

### భీమిలిలో పలు అభివృద్ధి
## పనులు ప్రారంభించిన గంటా



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం జీవీఎంసీ 3 వ వార్డులో రూ.93.60 లక్షలతో నిర్మించిన జమ్మి చెరువు ఆధునీకరణ, పాత మున్సిపల్ చౌల్ట్రీ భవనం పునర్నిర్మాణం, ఇండోర్ ఫిట్నెస్ జిమ్ పునరుద్ధరణ పనులను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. అలాగే 1, 3 వార్డుల్లో ప్రతిపాదించిన రూ. 1.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక భీమిలి జోన్ లోని 4 వార్డుల్లో రూ. 50 కోట్ల పనులకు శ్రీకారం చుట్టామన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత భీమిలి శరవేగంతో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. తగరపువలస, భీమిలి మెయిన్ రోడ్డు, బీచ్ రోడ్డు విస్తరణ తొందర్లోనే చేపడతామని తెలిపారు. చారిత్రకమైన భీమిలి గంట స్తంభం అభివృద్ధికి జీవీఎంసీ రూ. 50 లక్షలు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎం.విజయ్ కుమార్, కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాడు చిన్ని కుమారి లక్ష్మి, జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, కూటమి నాయకులు గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, కనకల అప్పలనాయుడు, తమ్మిన సూరిబాబు, కొప్పల రమేష్, భువనేశ్వరి, సూరాల సత్య వరప్రసాద్, వై. అనిల్ ప్రసాద్, గాడు యశ్వంత్, జీరు సత్యం, సింగపూర్ బుజ్జిరాజు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన
## మహనీయుడు పొట్టి శ్రీరాములు

**నివాళులర్పించిన మంత్రి - కొండపల్లి**



**ప్రజాస్వామ్యం / గజపతినగరం:**

తెలుగు జాతి చరిత్రలో మహనీయుడు పొట్టి శ్రీరాములు అని, తెలుగువారి ప్రత్యేక రాష్ట్రం (ఆంధ్ర రాష్ట్రం) కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించిన మహనీయుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు తెలుగు జాతి ఉన్నంతకాలం తెలుగువారి హృదయాల్లో పొట్టి శ్రీరాములు స్థానం సుస్థిరం

అని రాష్ట్ర ఎం.ఎస్.ఎం. ఈ, సర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన గజపతినగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొండపల్లి ,పొట్టి శ్రీరాములు త్యాగాన్ని, ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం 58 రోజులు ఆయన చేసిన ఆమరణ నిరాహార దీక్షను స్మరించుకున్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణం పోసి, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత పొట్టి శ్రీరాములుదే అని మంత్రి కొనియాడారఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి , జనసేన రాష్ట్ర పిఏసి సభ్యురాలు , మాజీ మంత్రి పడాల అరుణ, జడ్పిటిసి గార తవుడు, ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, మాజీ జెడ్పిటిసి మక్కువ శ్రీధర్ , గంట్యాడ మండల పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కరరావు, కొల్లా సాంబమూర్తి, పూసర్ల మోహన్ , వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి కావాలి

**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి-జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 16 : ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా కావాలని, ఆ దిశగా జిల్లా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి పిలుపు నిచ్చారు. ప్రజల ఏ నమ్మకంతో కలెక్టర్ కార్యాలయానికి వస్తారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ మందిరంలో పాల్గొని 110 మంది అర్జీదారుల నుండి వినతులను కలెక్టర్ స్వీకరించారు. ఇందులో రెవిన్యూ శాఖకు చెందినవి 40 కాగా, ఇతర సమస్యలపై 70 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం కోసమే ఆయా మండలాలలో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, స్థానిక సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ప్రజలు మనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. పిజిఆర్ఎస్ కు వచ్చే ఫిర్యాదులు చాలా సున్నితమైనవని వాటిని నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ, మండల స్థాయి అధికారులు చురుగ్గా సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని పేర్కొన్నారు. అర్జీదారుని సమస్య పూర్తిగా పరిష్కారమైందా లేదా అనేది ఫీల్డ్ విజిట్ చేసి ధృవీకరించాలన్నారు.పిజిఆర్ఎస్ పోర్టల్ ద్వారా ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును నిర్ణీత సమయంలోగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయం కలిగి ఉండాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం చేసినా, నిర్లక్ష్యం చూపిన అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అన్నదాతలను ఆర్థికంగా బలోపేతం చేస్తాం

**--- 'రైతన్న మీకోసం' వారోత్సవాలను ప్రారంభించిన మంత్రి - కొండపల్లి శ్రీనివాస్.**





ప్రజాస్వామ్యం/గజపతినగరం:

కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని , వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎం.ఎస్ .ఎం .ఈ, సర్ప్ ,ఎన్.ఆర్.ఐ వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గజపతినగరం శివారు ఎం.వెంకటాపురం గ్రామంలో "రైతన్న మీకోసం" వారోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొండపల్లి మాట్లాడుతూ 'రైతన్న మీకోసం' వారోత్సవాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో రైతులకు చేరువ చేస్తామన్నారు. ప్రతి రైతుకు అండగా ఉంటూ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జే.డీ రామారావు, మాజీ మంత్రి పడాల అరుణ, ఏఎంసీ ఛైర్మన్ గోపాలరాజు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ కోరాడ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మాజీ జడ్పీటీసీ మక్కు శ్రీధర్, ఏ.వో కిరణ్‌కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు బంగారు నాయుడు, గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.


## పొరుగు జిల్లాల కంటే భిన్నంగా నాణ్యమైన జర్నలిజం ఉండాలి

**జర్నలిస్టులకు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి హితవు**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 16 : పార్వతీపురం మన్యం జిల్లాలో జర్నలిజం నాణ్యతను పెంచేలా వార్తలు ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన ఈ జిల్లాకు ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని, పొరుగు జిల్లాల కంటే భిన్నంగా, నాణ్యమైన జర్నలిజం ఉండాలని ఆకాంక్షించారు. నెగటివ్ వార్తలకు ప్రాధాన్యత ఇవ్వడం కంటే, వ్యవస్థను మెరుగుపరిచేలా మరియు ప్రజలకు ఉపయోగపడేలా వార్తా కథనాలు ఉండాలని సూచించారు.జిల్లా మీడియా అక్రిడేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు మంజూరు చేసిన 196 కార్డులను కలెక్టర్ మీడియా ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, హ్యూమన్ ఇంట్రెస్ట్ స్టోరీస్ మరియు ప్రభుత్వ కార్యక్రమాలపై దృష్టి సారించి మంచి వార్తలను అందించాలని కోరారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నాయో, అదే రీతిలో జర్నలిజం మరియు సమాచార శాఖ కూడా ఎదగాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ఏవైనా లోపాలు జరిగినప్పుడు లేదా నెగిటివ్ వార్తలు వచ్చినప్పుడు, సంబంధిత అధికారి వివరణను తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. కేవలం ఆఫీసర్ వెర్షన్‌తోనే వార్తను రాస్తే అది సమగ్రంగా ఉంటుందని హితవు పలికారు. మంచి పనులు జరిగినప్పుడు వాటిని ప్రజలకు తెలిసేలా సానుకూల దృక్పథంతో రాయడం ముఖ్యమని, పత్రికా ప్రకటనలు రాసే వారికి, రిపోర్టర్లకు జర్నలిజం సూత్రాలపై ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా అసోసియేషన్లను కోరారు. ప్రస్తుతం చాలా మందికి తప్పులను సరిదిద్దుకునే సరైన విధానం తెలియకపోవడం వల్ల పాత పద్ధతుల్లోనే వార్తలు పంపిస్తున్నారని, శిక్షణ తరగతులు నిర్వహించడం వలన వృత్తిపరమైన నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. తప్పులను సరిదిద్దడానికి మరియు ఒకరి నుంచి ఒకరు నేర్చుకోవడానికి ఒక వాట్సాప్ గ్రూప్ లేదా ఫోరమ్ ఏర్పాటు చేయాలని పిలుపు నిచ్చారు. ఇందులో ఎవరైనా తప్పులు చేస్తే, ఇతరులు వాటిని సరిదిద్దడం ద్వారా అందరికీ అవగాహన వస్తుందని వివరించారు. ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిజం పట్ల ప్రత్యేక దృష్టి సారించి, సమాజంలో ఉండే లోపాలను ఎత్తిచూపాలని, సమస్యకు పరిష్కారం లభించేలా జర్నలిస్టులు ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. బాలమన్ సింగ్, డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఎం.గజపతిరావు, డివిజనల్ పౌర సంబంధాల అధికారి జి.వి.రవికుమార్, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సమాచార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "రైతన్న మీకోసం" వారోత్సవాల్లో గంటా



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం జీవీఎంసీ 4 వ వార్డు పరిధిలోని జేవీ అగ్రహారంలో సోమవారం నిర్వహించిన "రైతన్న మీ కోసం" వారోత్సవాల్లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. రైతుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, రాయితీల గురించి వివరించారు. 22 వ విడత అన్నదాత సుఖీభవ నిధులు అందాయా లేదా అని ఆరా తీశారు. పెన్షన్లు ఇతర ప్రభుత్వ పథకాలు సక్రమంగా వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పెంచుకోవడానికి గొర్రెలు కావాలని గ్రామస్తులు కోరడంతో తక్షణమే వాటిని మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పొలాలకు నీటి సదుపాయం కల్పించాలని కోరగా అందుకు తగ్గ చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో గంటా మాట్లాడుతూ రైతును మించిన శాస్త్రవేత్త లేరన్నారు. విత్తనాల వేయడం దగ్గర్నుంచి.. పంట అమ్ముకోవడం వరకు రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. భీమిలి నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ సొమ్ము జమ కాని 810 మందికి తొందర్లోనే అందేలా చూస్తానన్నారు. జీవీఎంసీలో విలీనం కావడంతో గ్రామీణ ఉపాధి పథకం వర్తించక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు చెప్పగా.. దానికి ప్రత్యామ్నాయం చూడాలని అధికారులతో చర్చిస్తానని తెలిపారు.

పాఠశాల తనిఖీ

జేవీ అగ్రహారం పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, మౌలిక వసతుల గురించి అడిగారు. రక్షణ కోసం పాఠశాల చుట్టూ ప్రహరీ కావాలని విద్యార్థులు కోరడంతో అంచనాలు రూపొందించాలన్నారు. పాఠశాల పక్కనే ఉన్న శిథిల భవనాన్ని వెంటనే కూల్చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ విజయ్ ప్రసాద్, జోనల్ కమిషనర్ ఎం. విజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, భీమిలి జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, పాసి నరసింగరావు, గరికిన ఎల్లాజీ (కింగ్), పాసి త్రినాథ్ పాల్గొన్నారు.

### అమరజీవి పొట్టి శ్రీరాములుకు
## ఘన నివాళులు అర్పించిన గంటా



**భీమునిపట్నం, ప్రజాస్వామ్యం**

తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భీమిలి క్యాంప్ కార్యాలయంలో సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో ఉన్నప్పుడు తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజుల పాటు ఆమరణ దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహనీయుడని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అమరావతిలో పొట్టి శ్రీరాములు పేరిట ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేసి 58 అడుగుల విగ్రహాన్ని నిర్మించిందన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎం. విజయ్ కుమార్, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా అప్పలకొండ, జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, కొప్పల రమేష్, కనకల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు రోజుల్లోనే గ్యాస్ డెలివరీ

**జిల్లా పౌరసరఫరాల అధికారి-జి.మురళీనాథ్**

ప్రజాస్వామ్యం / విజయనగరం:

జిల్లాలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాకు సంబంధించి వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా పౌర సరఫరాల అధికారి జి.మురళీనాథ్ ఒక ప్రకటనలో విలేకరులకు తెలియజేశారు. ప్రస్తుతం జిల్లాలో గ్యాస్ కొరత లేదని, సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గ్యాస్ ఏజెన్సీల వద్ద తగినంత స్టాక్ అందుబాటులో ఉందనీ, మూడు గ్యాస్ కంపెనీలు సరఫరాను పర్యవేక్షిస్తున్నాయని జిల్లా పౌరసరఫరాల అధికారి జి మురళి నాథ్ తెలిపారు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SETPRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP)
Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022